సాక్షి ఏలూరు

శుక్రవారం । 22 । మార్చి । 2024




పెళ్లింట అగ్ని ప్రమాదం

దెందులూరు మండలం శింగవరంలో పెళ్లి వేడుకలకు సిద్ధమైన ఓ ఇంట్లో గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం జరిగింది. రూ.లక్ష నగదు, సామగ్రి దగ్ధమయ్యాయి. IIలో ▸



దొంగల ముఠా అరెస్ట్

దోపిడీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. 154 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. IIలో ▸



రంజాన్ వేళలు

	ఇఫ్తార్ శుక్రవారం (సాయంత్రం)	సహరి శనివారం (ఉదయం)
ఏలూరు	6.23	4.43
భీమవరం	6.21	4.47

న్యూస్‌రీల్

ప్రశాంత ఎన్నికలకు ఏర్పాట్లు



వె.ప్రసన్న వెంకటేష్, కలెక్టర్

ఏలూరు(మెట్రో): సార్వత్రిక ఎన్నికలు నిష్పక్షపాతంగా, సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్యల కోసం వాట్సాప్ మెసేజ్/ఫొటోల ద్వారా వాస్తవ సమాచారం ప్రజలు అధికార యంత్రాంగానికి అందించాలని కోరారు. దీనికి వాట్సాప్ నంబర్ 9491041435 అందుబాటులో ఉంచామని, ప్రజలు దీనిని వినియోగించుకుని ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

సి-విజిల్ ఫిర్యాదు బహిర్గతంపై సీరియస్

ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

ఏలూరు(మెట్రో)/ఉంగుటూరు: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సి-విజిల్ ఫిర్యాదు బహిర్గతం సంఘటనకు సంబంధించి విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు చేబ్రోలు గ్రామ సచివాలయం-1 పంచాయతీ కార్యదర్శి బీవీ రవిచంద్ర కుమార్, ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్-కం-టైపిస్ట్ బి.అమృతను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉంగుటూరు ఎంపీడీఓ శర్మకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఇటువంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కలెక్టర్ హెచ్చరించారు. సి-విజిల్ ఫిర్యాదు బహిర్గతం కావడంపై విచారణ చేశామని కలెక్టర్ తెలిపారు. సి-విజిల్ ఫిర్యాదుకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను చేబ్రోలు పంచాయతీ సెక్రటరీ ఒక పార్టీ వ్యక్తికి చేరవేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు.

నేటి నుంచి ఇంటర్ మూల్యాంకనం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబుపత్రాల మూల్యాంకనం శుక్రవారం నుంచి ప్రారంభించనున్నట్లు జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల కన్వీనర్ బి.ప్రభాకరరావు ప్రకటనలో తెలిపారు. స్థానిక కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూల్యాంకనం ప్రారంభమవుతుందని, ఉదయం 10 గంటలకు ఎగ్జామినర్లు రిపోర్టు చేయాలని సూచించారు. అలాగే స్క్రూటినైజర్స్‌గా నియమించిన సిబ్బంది సైతం ఇక్కడ రిపోర్టు చేయాలన్నారు.

వైఎస్సార్‌సీపీలో నియామకాలు



మున్నుల జాన్‌గురునాథ్

ఏలూరు టౌన్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర అనుబంధ కమిటీలో నియామకాలు చేపట్టారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం కార్యదర్శులుగా ఏలూరుకి చెందిన నగర కో-ఆప్షన్ సభ్యుడు మున్నుల జాన్ గురునాథ్, ఏలూరు జిల్లాకు చెందిన పంతగాని వెంకన్నను నియమించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయటం, పార్టీ అభ్యర్థుల విజయానికి వీరు కృషి చేయాల్సి ఉంది.

తూనికలు, కొలతల శాఖ సోదాలు



తనిఖీలు చేస్తున్న అధికారులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గురువారం విస్తృత ముద్రలు లేని తూనికపు పరికరాలు ఉపయోగిస్తున్న వ్యాపారులపై 20 కేసులు నమోదు చేసినట్లు లీగల్ మెట్రాలజీ శాఖ డిప్యూటీ కంట్రోలర్ బీవీ హరిప్రసాద్ తెలిపారు. ఏలూరు రీజియన్ జాయింట్ కంట్రోలర్ పి.సుధాకర్ ఆధ్వర్యంలో తనతోపాటు కాకినాడ జోన్ డిప్యూటీ కంట్రోలర్ ఎస్.జనార్దనరావు పర్యవేక్షణలో ఉమ్మడి జిల్లాలోని భీమవరం, పాలకొల్లు, నరసాపురం, తణుకు, తాడేపల్లిగూడెం ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. తూనికలు, కొలతల చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్న, ముద్రలు లేని తూనికపు పరికరాలను ఉపయోగిస్తున్న వ్యాపారులను గుర్తించామన్నారు. ఈ మేరకు రైతు బజార్లు, కూరగాయల మార్కెట్లలో 13 కేసులు, మార్కెట్ యార్డులు, కమీషన్ ఏజెంట్లపై 6 కేసులు, ఒక ఎంఎల్ఎస్ పాయింట్‌పై మొత్తం 20 కేసులు నమోదు చేశామన్నారు. తనిఖీల్లో అమలాపురం, భీమవరం, రాజమహేంద్రవరం, కాకినాడ అసిస్టెంట్ కంట్రోలర్‌లు కె.రాజేష్, వీవీ నాగరాజారావు, కె.శామ్యూల్ రాజు, ఎస్‌కే సలీం, పలువురు లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెంలో..



చొదిమెళ్ల రైతు భరోసా కేంద్రంలో సేవలందిస్తున్న సిబ్బంది (ఫైల్)



వేలేరుపాడు మండలం మేడేపల్లిలో..

రైతుకు భరోసా

ఆర్‌బీకేలు.. అన్నదాతకు వరాలు

- సాగులో సరికొత్త అధ్యాయం
- గ్రామాల్లోనే అన్నిరకాల సేవలు
- విత్తు నుంచి పంట విక్రయం వరకూ సాయం
- రూ.65 కోట్లతో 298 ఆర్‌బీకేల ఏర్పాటు



వ్యవసాయాన్ని పండగ చేయడమే లక్ష్యంగా.. అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకే) ద్వారా సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. విత్తు నుంచి పంట విక్రయం వరకూ గ్రామస్థాయిలోనే రైతులకు అండగా నిలుస్తూ సేవలందించేలా ఏర్పాట్లు చేసింది. అక్రమాలకు తావులేకుండా సబ్సిడీపై విత్తనాలు, ఎరువులతో పాటు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు, విపత్తుల సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా పరిహారం అందించడంలో ఆర్‌బీకేలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. కోట్లాది రూపాయల వ్యయంతో గ్రామాల్లో ఏర్పాటైన ఆర్‌బీకేల వంటి ప్రభుత్వ భవనాలు అభివృద్ధికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి. – ఏలూరు(మెట్రో)



పెదపాడులో ఆర్‌బీకే



దెందులూరు మండలం పెరుగ్గూడెంలో రైతు భరోసా కేంద్రం

జిల్లాలో ఆర్‌బీకేలు	సొంత భవనాల మంజూరు	నిర్మాణాలు పూర్తి	వివిధ దశల్లో నిర్మాణాలు	నిర్మాణ వ్యయం
520	468	208	260	రూ.84.24 కోట్లు

	మందికి..	కోట్లు
రైతు భరోసా సాయం	2,24,016 మందికి..	రూ. 1,339.46 కోట్లు
ఉచిత పంట బీమా	9,125 మందికి..	రూ. 12.87 కోట్లు
ఇన్‌పుట్ సబ్సిడీ	50,290 మందికి..	రూ. 39.28 కోట్లు



చొదిమెళ్ల రైతు భరోసా కేంద్రంలో కియోస్క్ యంత్రం, పరీక్షించిన మట్టి



చాట్రాయి మండలం చాట్రాయిలో..



ముసునూరు మండలం కొర్లగుంటలో..



కలిదిండి మండలం మూలఉప్పరగూడెంలో..



ఆగిరిపల్లి మండలంలో ఈదర-2 ఆర్బీకే

ఎన్నికల ప్రచారాలకు అనుమతి తప్పనిసరి

జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి



ఏలూరు టౌన్: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందున రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారాలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి అన్నారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో రాజకీయ పార్టీలు ఏదైనా ప్రచార కార్యక్రమం, రోడ్డు షోలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలన్నా లేదా మైక్‌లో ప్రచారం చేసుకోవాలంటే ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. ఈ మేరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సువిధ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంత మంది పాల్గొంటారు, ఎన్ని వాహనాలు ఉపయోగిస్తారు, వాహనాల నంబర్లు, మైకుల సంఖ్య, ఏ రూట్‌లో వెళతారు తదితర అంశాలు పొందుపరచాలన్నారు. దరఖాస్తును అధికారులు పరిశీలించి అనుమతి మంజూరు చేస్తారన్నారు. ఊరేగింపు రూట్ మ్యాప్ ముందుగానే ఇవ్వాలన్నారు.

రాత్రి 8 గంటల వరకే.. ఒకే గ్రామంలో, ఒకే సమయంలో ఏ రెండు పార్టీలకు అనుమతి ఇవ్వరని, ఒకే గ్రామంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ పార్టీలు అనుమతి కోసం దరఖాస్తు చేస్తే ముందుగా దరఖాస్తు చేసిన పార్టీకి అనుమతి ఇస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రార్థన మందిరాలు, విద్యాసంస్థల దగ్గర రాజకీయ ప్రచార కార్యక్రమాలు చేయరాదన్నారు. ఒక పార్టీ వారు వేరొక పార్టీ వారి మీటింగులు, ర్యాలీల్లోకి వెళ్లి ఆటంకం కలిగించరాదని, కుల, మత, వర్గపరమైన రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని, రాత్రి 8 గంటల తర్వాత ఎలాంటి ప్రచార కార్యక్రమాలు చేయడానికి వీల్లేదన్నారు.

అనుమతులకు లోబడి మాత్రమే..


రాజకీయ పార్టీలు కచ్చితంగా అనుమతికి లోబడి కార్యక్రమాలు చేపట్టాలని, విరుద్ధంగా నిర్వహిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద చర్యలు తప్పవని ఎస్పీ అన్నారు. ఎన్నికల నిబంధనలు అమలు చేసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఇచ్చే రిపోర్టు ఆధారంగా కేసు నమోదు చేస్తామన్నారు.

అంతర్రాష్ట్ర సరిహద్దులు బలోపేతం

జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ సంయుక్తంగా ఎన్నికలకు సంబంధించి అంతర్రాష్ట్ర సరిహద్దులో చేపట్టే భద్రతా చర్యలపై సమీక్షించారు. రెండు రాష్ట్రాల పరిధిలో అన్ని జిల్లాల చెక్‌పోస్టులు, అంతర్ రాష్ట్ర బోర్డర్ చెక్‌పోస్టులు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు కొత్తగూడెం జిల్లా, ఏలూరు జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ ఇరు రాష్ట్రాల పోలీస్, ఎన్నికల సిబ్బంది పరస్పరం సహకరించుకుంటూ సమాచారాన్ని మార్పిడి చేసుకుంటూ, సరిహద్దు చెక్‌పోస్ట్‌లను బలోపేతం చేయాలన్నారు. నగదు, మద్యం, సారా, ఎన్నికల తాయిలాలు రవాణాను నిరోధించాలన్నారు. ఎన్నికల కోడ్ నియమావళిని అనుసరించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగేందుకు ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే పరిస్థితి కల్పించాలన్నారు. జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ జి.స్వరూపారాణి, ఎస్ఈబీ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ విద్య

గణపవరం/నిడమర్రు: ప్రభుత్వం ఉన్నతాశయంతో ప్రవేశపెట్టిన డిజిటల్ విద్యా విధానాన్ని ఉపాధ్యాయులు నూరుశాతం అమలు చేయాలని డీఈఓ అబ్రహం సూచించారు. గురువారం ఆయన గణపవరం, నిడమర్రు మండలాల్లోని పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల నోటు పుస్తకాలు, వర్కు బుక్కులను పరిశీలించి విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. ప్రతి పాఠశాలకు ఐఎఫ్‌పీ ప్యానల్స్, స్మార్ట్ టీవీలు అందజేశామని, వీటిని తప్పక వినియోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిప్పర, అర్ధవరం, గణపవరం బాలుర ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఎంఈఓలు శేషు, గొర్రెల బాలయ్య, హెచ్‌ఎంలు ఉన్నారు.



బువ్వనపల్లిలో బైజూస్ పాఠ్యాంశ బోధనను పరిశీలిస్తున్న డీఈఓ అబ్రహం

నిడమర్రు మండలంలో.. డిజిటల్ బోధనా ఫలాలను అందుకోవడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలని డీఈఓ అబ్రహం సూచించారు. గురువారం నిడమర్రు మండలం బువ్వనపల్లి ప్రీహైస్కూలు, నిడమర్రు హైస్కూళ్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల ట్యాబ్‌ల వినియోగాన్ని పరిశీలించారు. రోజూ తప్పనిసరిగా కొంత సమయం ట్యాబ్‌లో పాఠ్యాంశాలను చూడాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు ఐఎఫ్‌పీలు, స్మార్ట్ టీవీల్లో బోధన చేస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈఓలు కె.రాంబాబు, జి.బాలయ్య, హెచ్‌ఎం సంకు ఏసుబాబు ఆయన వెంట ఉన్నారు.



● ఈవీఎంలపై అవగాహన

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు ఎలా వేయాలి., మనం ఎవరికి ఓటు వేస్తున్నామో.. వారికే ఓటు పడిందా.. పడుతుందా లేదా.. అనే సందేహాలను తీర్చుకునేలా ఏలూరు కలెక్టరేట్‌లో ఈవీఎం మెషీన్ ఏర్పాటుచేశారు. ఓటు వేసిన తర్వాత బజర్ సౌండ్ వినిపిస్తుంది. మానిటర్‌లో రెండు సెకన్లపాటు తాము నొక్కిన అభ్యర్థి గుర్తు కనిపిస్తుంది. ఓటర్లు ఎటువంటి అపోహలకూ పోకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారులు చెబుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్/ఏలూరు

సంక్షేమ శకం



ఆర్థికంగా నిలదొక్కుకున్నాం

కూలి పని, చేతి వృత్తులు చేసుకుని జీవిస్తున్నాం. జగనన్న ప్రభుత్వం మా పిల్లలకు మంచి చదువును అందిస్తోంది. నా భర్త చేబత్తిన సత్యానందం తాపీపని, కరెంటు పని, డ్రైవర్, ఇతర చేతి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్నారు. అమ్మ ఒడి పథకం ద్వారా మా బాబుకు రూ.15 వేలు చొప్పున మూడేళ్లు లబ్ధి చేకూరింది. ఆసరా పథకం కింద రూ.16 వేల చొప్పున గత ఐదేళ్లుగా నా బ్యాంక్ ఖాతాలో రూ.80 వేలు జమ అయింది. జగనన్న కాలనీలో నాకు ఇంటి స్థలం ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో మా కుటుంబం లబ్ధి పొంది ఆర్థికంగా నిలబడగలిగాం. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ మీడియంలో విద్యా బోధనతో మా పిల్లలకు ఇంగ్లిష్, ఇతర సబ్జెక్టులు బాగా చెబుతున్నారు. సీఎం జగన్‌కు ధన్యవాదాలు.

– చేబత్తిన దేవిక, సిద్ధాపురం, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా





ఇదిగో నవరత్నాల వెలుగులు

నాభర్త ఐదేళ్ల క్రితం అవమానించి దూరం కావడంతో తండ్రి లేని నేను నాతల్లి వెంకటలక్ష్మి మీదే ఆధారపడి జీవించేదాన్ని. నేను నాకుమార్తె వనజాక్షి బతకడం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాం. వికలాంగురాలిని కావడంతో ఏ పని చేయలేకపోయేదాన్ని. గత ప్రభుత్వంలో వికలాంగ పెన్షన్ కోసం దరఖాస్తు చేసినా మంజూరు కాలేదు. జగనన్న ప్రభుత్వంలో ఒంటరి మహిళ పెన్షన్ రూ.3 వేలు, అమ్మఒడి ద్వారా రూ.13 వేలు, కాపు నేస్తం ద్వారా రూ.15 వేలు చొప్పున చేతికందడంతో కుమార్తెతో కలిసి సంతోషంగా జీవిస్తున్నాను. జగనన్న కాలనీలో స్థలం కూడా మంజూరైంది. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల లబ్ధి వల్ల నా తల్లికి నా బతుకుపై బెంగ తీరింది.

– పువ్వలదాస్ ముత్తేశ్వరి, పరింపూడి, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా



మళ్లీ సీఎంగా జగనే కావాలి

నా కుటుంబానికి సీఎం వైఎస్ జగన్ ఎంతో మేలు చేశారు. నాకు ప్రతి నెలా రూ.3వే లు పింఛన్ అందుతోంది. అలాగే వైఎస్సార్ చేయూత పథకంలో రూ.18,750 నా బ్యాంక్ ఖాతాలో ఇప్పటికి నాలుగు సార్లు జమయ్యాయి. వైఎస్సార్ ఆసరా పథకంలో ఏడాదికి రూ.6 వేలు చొప్పున ఇప్పటికి మూడు సార్లు రుణమాఫీ అయ్యింది. అలాగే ఇంటి స్థలం ఇచ్చారు. నా కుటుంబానికి మేలు చేసిన సీఎం జగన్ మళ్లీ సీఎం కావాలి. ఆయనకు ఓటు వేయడానికి నేను సిద్ధం.

– కోట మేరి, కొంతేరు, యలమంచిలి మండలం

కట్నం వేధింపులు.. నలుగురిపై కేసు నమోదు

పాలకోడేరు: అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ ఒక వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. కొండేపూడి పంచాయతీ పరిధిలోని రామచంద్రపురానికి చెందిన దుర్గాభవానికి వేండ్ర గ్రామానికి చెందిన మల్లుల పవన్‌కుమార్‌తో 2021లో పెళ్లి జరిగింది. ఆ సమయంలో రూ.15 లక్షల నగదు, ఇతర కట్నకానుకలు ఇచ్చారు. అయితే ఈ కట్నం చాలేదంటూ, అదనంగా తీసుకురావాలంటూ వేధిస్తున్నారని దుర్గాభవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్త మామలు, ఆడపడుచులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాళం శ్రీనివాసరావు గురువారం చెప్పారు.





జగన్ మరోసారి సీఎం కావాలి

- మాజీ ఎంపీ, కాపునేత ముద్రగడ పద్మనాభం
- ముద్రగడను కలిసిన జిల్లా కాపునాడు నేతలు

నిడమర్రు: జగన్ లాంటి నాయకుడిని ఏపీకి మరోసారి సీఎంగా చేసే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మాజీ ఎంపీ, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అన్నారు. ముద్రగడ పద్మనాభం వైఎస్సార్ సీపీలో చేరిన సందర్భంగా ఆయనకు మద్దతు తెలిపేందుకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కాపునాడు అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు ఆధ్వర్యంలో పలువురు కాపునాడు నాయకులు కిర్లంపూడిలో ముద్రగడను కలుసుకుని ఆయన నిర్ణయానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ దూరదృష్టి కలిగిన నేత అని కొనియాడారు. ఐదేళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారని తెలిపారు. జగన్‌ను సీఎంగా చేయడానికి నా ప్రయత్నం చేస్తానన్నారు. పార్టీ ఆదేశిస్తే ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. పదవులు ఆశించకుండా నేను పార్టీకి సేవచేసేందుకు కట్టుబడి ఉన్నానని ప్రకటించారు. నాకు కులం కాదు ముఖ్యం.. వర్గం ముఖ్యమని ముద్రగడ స్పష్టం చేశారని కాపునాడు నేతలు తెలిపారు. ముద్రగడను కలిసిన వారిలో పార్టీ స్టేట్ యూత్ కార్యదర్శి సంకు నాగేషు, మండల కాపునాడు అధ్యక్షుడు సంకు కొండలరావు నాయుడు, ఉపాధ్యక్షులు పూసల వెంకటేశ్వరావు, మేకా శ్రీను, కాపునాడు జిల్లా సభ్యులు పుప్పాల గోపి, పుత్సకాలయ విష్ణుమూర్తి, మట్టా మురళి, గౌతు రాము, పైడిముక్కల రామకృష్ణ, బి.సుబ్రహ్మణ్యం, వామిశెట్టి పరమేశ్వరరావు తదితరులు ఉన్నారు.



ముద్రగడను మర్యాదపూరకంగా కలిసిన కాపునాడు జిల్లా అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు, పార్టీ స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగశేషు



ముద్రగడ పద్మనాభంకు శ్రీవారి ప్రసాదాలను అందజేస్తున్న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన కాపు నేతలు

జగన్‌ను సీం చేసేందుకు కృషి చేయాలి

ద్వారకాతిరుమల : కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం వైఎస్సార్ సీపీలో చేరిన సందర్భంగా కిర్లంపూడిలోని ఆయన స్వగృహంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన పలువురు కాపు నేతలు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రం, స్వామివారి మెమెంటోను అందజేసి, అభినందనలు తెలిపారు. కాపులకు అగ్రస్థానం కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ముద్రగడ వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకోవడం పట్ల కాపు నేతలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసేందుకు కాపు వర్గీయులు కృషి చేయాలని, అందుకు అందరూ ఏకతాటిపై నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించినట్టు నేతలు తెలిపారు. ముద్రగడను కలసిన వారిలో జిల్లా కాపునాడు అధ్యక్షులు చిన్నమిల్లి వెంకట్రాయుడు, కాపునాడు గోపాలపురం నియోజకవర్గ అధ్యక్షులు పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, దేవరపల్లి ఎంపీపీ కుప్పాల దుర్గారావు, రాష్ట్ర కాపునాడు సభ్యులు తోట రామకృష్ణ, సింగరాజుపాలెంకు చెందిన కాపు నేత వామిశెట్టి పరమేశ్వరరావు తదితరులున్నారు.

వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా వెంకన్న



జంగారెడ్డిగూడెం: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పంతగాని వెంకన్నను నియమిస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన పంతగాని వెంకన్న గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేశారు. ఈ సందర్భంగా పంతగాని వెంకన్న మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనకు ఈ అవకాశం రావడానికి కారకులైన ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని, చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి కంభం విజయరాజు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు తన శక్తి వంచన మేర కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

మద్యం స్వాధీనం



పట్టుకున్న అక్రమ మద్యాన్ని చూపిస్తున్న ఎస్సై వెంకన్న

బుట్టాయగూడెం: మండలంలోని రెడ్డిగణపవరం సమీపంలో గురువారం వాహనాల తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై కె.వెంకన్న చెప్పారు. వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై 25 మద్యం బాటిల్స్ తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. అతనిని అదుపులోకి తీసుకుని 25 క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

ఆసరా డబ్బు జమ చేస్తానని మోసం

కుక్కునూరు: వైఎస్సార్ ఆసరా డబ్బులు ఖాతాలో జమచేస్తానని చెప్పి ఫోన్ పే ద్వారా ఓ మహిళ బ్యాంక్ ఖాతా నుంచి రూ.82 వేలు కాజేశాడు ఓ మోసగాడు. వివరాలిలా ఉన్నాయి. ఉప్పేరు సచివాలయ పరిధిలో వలంటీర్‌గా పనిచేస్తున్న ఎం.వెంకటేష్‌కు బుధవారం ఓ వ్యక్తి ఫోన్ చేసి తాను జిల్లా ప్రభుత్వ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నానని, ఆసరా డబ్బులు జమకాని వారికి ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామని నమ్మబలికాడు. డబ్బులు ఖాతాలో జమకాని మహిళలకు సంబంధించి ఫోన్‌పే నంబర్లు ఇస్తే ఖాతాలో డబ్బులు జమచేస్తామన్నాడు. అతని మాటలు నమ్మిన సదరు వలంటీర్ ఆసరా డబ్బులు జమకాని మహిళల వివరాలను ఆ వ్యక్తికి చెప్పాడు. అంతేకాక పల్లం సంధ్య అనే మహిళకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. దీంతో సదరు మహిళ నిజమేనని నమ్మింది. సైబర్ మాయగాడు మహిళకు ఫోన్ చేసి ఫోన్‌పేకు ఆసరా అమౌంట్ రూ.18 వేలు మెసేజ్ చేశానని అందులో పే ఆప్షన్ నొక్కితే డబ్బులు మీ ఖాతాలో జమవుతాయంటూ చెప్పాడు. నిజమేనని నమ్మిన మహిళ పే ఆప్షన్ నొక్కింది. ఒక నిమిషంలోనే పే ఆప్షన్ నొక్కాలంటూ ఆ మహిళతో ఐదు సార్లు పే ఆప్షన్ నొక్కించి ఆమె ఖాతా నుంచి రూ.83 వేలు కాజేశాడు. ఖాతా నుంచి డబ్బు మొత్తం డ్రా అయినట్టు బ్యాంక్ నుంచి మెసేజ్ రావడంతో ఖంగుతిన్న మహిళ సైబర్ క్రైం పోలీసులకు, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

వెంకన్న హుండీ ఆదాయం రూ.12.52 లక్షలు

కాళ్ల: కాళ్లకూరులోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీ కానుకలను గురువారం లెక్కించారు. దేవదాయ శాఖ భీమవరం తనిఖీదారు వి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో హుండీ తెరిచి లెక్కించారు. 76 రోజులకు గాను రూ.12,52,839 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ అరుణ్ కుమార్ చెప్పారు.

మళ్లీ మేలు జరగాలంటే ఫ్యాన్‌కే ఓటెయ్యండి

కామవరపుకోట: ప్రజలకు మళ్లీ సంక్షేమం అందాలన్న, ఇంకా మేలు జరగాలన్న ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు అన్నారు. మండలంలో కళ్లచెరువు, పోలాసిగూడెం, అంకాలంపాడు, తాడిచర్ల, రావికంపాడు, వీరిశెట్టిగూడెం, ఉప్పలపాడు గ్రామాలలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేపట్టినప్పటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అందించారన్నారు. దీంతో బడుగు, బలహీన, వర్గాల పేదల ప్రజలు గతం కంటే సీఎం జగన్ పాలనలో ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నా, మేలు జరగాలన్న జగన్ మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసేలా ప్రతి ఒక్కరు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ రాష్ట్ర ముదిరాజ్ సంఘం డైరెక్టర్ చిక్కుల శ్రీను, కామవరపుకోట ఉప సర్పంచ్ మేడూరు రంగబాబు, అన్నపనేని రాజశేఖర్, బొట్ల లక్ష్మణ్, ఉద్దండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఉప్పలపాడు ప్రచారంలో సిద్ధం కిట్లు అందజేస్తున్న చింతలపూడి ఇన్‌చార్జి కంభం విజయరాజు

పెళ్లింట గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం



శింగవరంలో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన తాటాకిల్లు



బాధితురాలు రమణమ్మను ఓదార్చి పెళ్లి కూతురును ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే కొఠారు

దెందులూరు: శింగవరంలో పెళ్లి వేడుకలకు సిద్ధమైన ఓ ఇంట్లో బుధవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో నివాసం ఉంటున్న నారాయణపు రమణమ్మకు చెందిన తాటాకింట్లో ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పెళ్లి కోసం దాచిన రూ.1 లక్ష నగదు, పెన్షన్ నగదు రూ.10వేలు నిత్యావసర వస్తువులు, సామగ్రి దగ్ధమయ్యాయి.

ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే కొఠారు

శింగవరంలో పెళ్లింట జరిగిన అగ్ని ప్రమాదంలో నగదు, సామగ్రి పూర్తిగా దగ్ధమై కష్టంలో ఉన్న ఓ కుటుంబానికి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ధైర్యం చెప్పి అండగా నిలిచారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. బాధితురాలు రమణమ్మకు నిత్యావసర వస్తువులు, రూ.15వేలు ఆర్థిక సాయం అందించారు. బాధితులను ఓదార్చారు. రెండు రోజుల్లో మనవరాలి పెళ్లి ఏర్పాట్లు చేసుకుంటున్నామని, ఈలోగా అగ్ని ప్రమాదం జరగడంపై కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వద్ద కన్నీటిపర్యంతమయ్యారు. ఎవరికీ ప్రమాదం వాటిల్లనప్పటికీ పెళ్లి సమయంలో ఇల్లు, సామగ్రి కాలిపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రమణమ్మ ఇంటి నిర్మాణం ప్రారంభించిందని, ఈ సమయంలో ఇలా జరగడం బాధాకరమన్నారు. సీతంపేట పంచాయతీలో 116 ఇళ్లు మంజూరు చేశామని, రమణమ్మ ఇల్లు పూర్తయ్యే వరకు తాను ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ చేసి త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ నెల 23న పెళ్లి జరగనున్న సందర్భంగా రమణమ్మ మనవరాలిని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఆశీర్వదించి నగదు బహుమతి అందజేశారు.

దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్‌పై పోక్సో కేసు

కామవరపుకోట: మనవరాలి వయసున్న ఓ బాలికను లైంగిక వేధింపులకు గురిచేసిన దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై జయబాబు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. ఏలూరు దేవదాయ శాఖ పరిధిలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బైపీనీడి లక్ష్మీనరసింహారావు ఉద్యోగంలో భాగంగా తడికలపూడిలోని గంగేశ్వరస్వామి ఆలయానికి వస్తూ వెళుతుంటాడు. ఈ క్రమంలో గ్రామనికి చెందిన ఓ బాలికను కొంతకాలంగా లైంగికంగా వేధిస్తున్నాడు. బాలిక ఈ విషయాన్ని తన తల్లిదండ్రులకు తెలిపింది. గురువారం బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు తడికలపూడి ఎస్సై జయబాబు నిందితుడు నరసింహారావును అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

దోపిడీ దొంగల ముఠా అరెస్టు

తణుకు : దారి దోపిడీలకు పాల్పడుతున్న దొంగల ముఠా సభ్యులను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ పరిధిలోని తాడేపల్లిగూడెం టౌన్, రూరల్ పోలీసు స్టేషన్లతోపాటు తణుకు టౌన్, రూరల్ పోలీసు స్టేషన్ల పరిధిలో ఇటీవల జరిగిన దోపిడీలకు సంబంధించి మొత్తం ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి 154 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దేవరపల్లి మండలం త్యాజంపూడి గ్రామానికి చెందిన గనసాల దుర్గాప్రసాద్, తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన లకనవరపు వెంకటాచారి, గణపవరం మండలం గరగ శివకృష్ణ, పంజా శ్రీనివాసరావు, ఉంగుటూరు మండలం అక్కుపల్లిగోపవరం గ్రామానికి చెందిన ఆకుల రమేష్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తాడేపల్లిగూడెం డీఎస్పీ మూర్తి తణుకులో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. తాడేపల్లిగూడెం పట్టణ స్టేషన్ పరిధిలో యాగర్లపల్లి, హౌసింగ్ బోర్డు కాలనీలో తాళం వేసి ఉన్న ఇళ్లల్లోకి చొరబడిన గనసాల దుర్గాప్రసాద్, లకనవరపు వెంకటాచారి 90 గ్రాముల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. తణుకు పట్టణ పరిధిలోని వృద్ధుడిని బైక్ ఎక్కించుకుని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అతని నుంచి 4 గ్రాముల బంగారు ఉంగరం, ఇదే తరహాలో తాడేపల్లిగూడెం స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనంలో 20 గ్రాముల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. రెండు కేసుల్లో నిందితులు గరగ శివకృష్ణ, పంజా శ్రీనివాసరావులుగా పోలీసులు గుర్తించారు. తణుకు రూరల్ స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు ఘటనల్లో లిఫ్ట్ ఇస్తానని మాయమాటలు చెప్పి బైక్‌పై తీసికెళ్లి వారి వద్ద 40 గ్రాముల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఈ కేసుల్లో ఐదురుగు వ్యక్తులను అరెస్టు చేసి సుమారు రూ.12 లక్షల విలువైన 154 గ్రాముల బంగారు ఆభరణాలతోపాటు రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ మూర్తి వెల్లడించారు. తణుకు పట్టణ, రూరల్ సీఐలు నాగరాజు, నాగేశ్వరరావు, తాడేపల్లిగూడెం సీఐ సూర్యనారాయణ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ధరకు విక్రయిస్తున్న మందుల స్వాధీనం



ఔషధాలను స్వాధీనం చేసుకుంటున్న ఔషధ నియంత్రణ శాఖ అధికారులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నిబంధనలు అతిక్రమించి అధిక ధరలను సొంతంగా ముద్రించి మార్కెట్లో విక్రయిస్తున్న మందులను ఔషధ నియంత్రణ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను ఏలూరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ జే బాలు గురువారం పత్రికలకు విడుదల చేశారు. ఔషధ నియంత్రణ శాఖ ఏలూరు రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ ఎంపీఆర్ ప్రసాద్ పర్యవేక్షణలో అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ హరిప్రసాద్‌తో కలిసి నగరంలోని కొత్తరోడ్‌లో ఓమ్ శ్రీవిష్ణు సాయి మెడికల్ ఏజెన్సీలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అమ్రీ ఫార్మాస్యూటికల్స్ అనే సంస్థ ఉత్పత్తి చేసిన ఐటీఆర్‌ఏ -ఓఎఫ్‌ఎఫ్200 అనే ఔషధాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఔషధం వాస్తవ ధర ఒక మాత్రకు రూ.24.80 నిర్ణయించగా ఉత్పత్తి సంస్థ మాత్రం 10 మాత్రల ప్యాకెట్‌పై నిబంధనలను అతిక్రమించి రూ.295గా ముద్రించి మార్కెట్‌లో విడుదల చేసిందన్నారు. ఆ మాత్రలను స్వాధీనం చేసుకుని శుక్రవారం ఏలూరు రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వారి దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు తెలిపారు.